

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





బుధవారం, మార్చి 11, 2026 | పేజీలు: 10


పాలమూరు ప్రాంత సాగునీటి ప్రాజెక్టులకు వేగం

# ప్రత్యేక చర్యలు

పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును 20 నెలల్లో పూర్తి చేస్తాం

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్ మార్చి 10 ప్రజా జ్యోతి
పాలమూరు ప్రాంతానికి చెందిన ముఖ్య సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి రైతులకు త్వరగా సాగునీటి అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మీడియా సమావేశంలో మాట్లాడుతున్నపర్యాటక సాంస్కృతిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు.
పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పీ.ఆర్.ఎల్.ఎస్ ను వచ్చే 20

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రత

# పనులు వేగవంతం

- జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో రోడ్లు, డ్రైనేజీల శుభ్రత చర్యలు




మహబూబ్‌నగర్, మార్చి 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం ఐదవ రోజు మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధి శాఖల సమన్వయంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థుల భాగస్వామ్యంతో రోడ్ల శుభ్రపరిచే పనులు, డ్రైనేజ్ కాలువల శుభ్రత, బ్లీచింగ్ చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.
అడ్డాకల్ మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 61.76 కిలోమీటర్ల రోడ్లు ఉండగా, అందులో 33.1 కిలోమీటర్ల

రోడ్డు ప్రమాదాల నివారణకు

# చర్యలు చేపట్టాలి

- బ్లాక్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



10లో

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రత్యేక

# దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



### ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రత

# పనులు వేగవంతం

రోడ్లను శుభ్రపరిచారు. 37.73 కిలోమీటర్ల డ్రైనేజ్ కాలువల్లో 18.35 కిలోమీటర్ల డ్రైన్లను శుభ్రపరిచి 90 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ మండలంలో డ్రెయిన్ ఎండ్ సోక్‌పిట్ పనులకు మంజూరు లేదు.

బాలానగర్ మండలంలోని 37 గ్రామ పంచాయతీలలో 90.85 కిలోమీటర్ల రోడ్లలో 76.15 కిలోమీటర్ల రోడ్లను శుభ్రపరిచారు. 37.95 కిలోమీటర్ల డ్రైనేజీలలో 25.45 కిలోమీటర్లను శుభ్రపరిచి 417 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. 13 సోక్‌పిట్లకు మంజూరు చేసి అందులో 2 పనులు ప్రారంభించారు.

భూత్పూర్ మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో 60.88 కిలోమీటర్ల రోడ్లలో 42.6 కిలోమీటర్లను శుభ్రపరిచారు. 38.421 కిలోమీటర్ల డ్రైనేజీలలో 31.335 కిలోమీటర్లను శుభ్రపరిచి 401 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. 11 సోక్‌పిట్లకు మంజూరు చేసి వాటిలో 2 పనులు ప్రారంభించారు.

సీసీకుంట మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో 42.7 కిలోమీటర్ల రోడ్లలో 15 కిలోమీటర్లను శుభ్రపరిచారు. 34.1 కిలోమీటర్ల డ్రైనేజీలలో 7.4 కిలోమీటర్లను శుభ్రపరిచి 99 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. 18 సోక్‌పిట్లకు మంజూరు చేసి వాటిలో 4 పనులు ప్రారంభించారు.

దేవరకద్ర మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో 49.95 కిలోమీటర్ల రోడ్లలో 27.8 కిలోమీటర్లను శుభ్రపరిచారు. 40.78 కిలోమీటర్ల డ్రైనేజీలలో 20.1 కిలోమీటర్లను శుభ్రపరిచి 299 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. 6 సోక్‌పిట్లకు మంజూరు చేసి వాటిలో 3 పనులు ప్రారంభించారు.

గండీడ్ మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో 96 కిలోమీటర్ల రోడ్లలో 38.9 కిలోమీటర్లను శుభ్రపరిచారు. 27.45 కిలోమీటర్ల డ్రైనేజీలలో 14.9 కిలోమీటర్లను శుభ్రపరిచి 496 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ మండలంలో సోక్‌పిట్ పనులకు మంజూరు లేదు.

హన్వాడ మండలంలోని 35 గ్రామ పంచాయతీలలో 89.11 కిలోమీటర్ల రోడ్లలో 57.73 కిలోమీటర్లను శుభ్రపరిచారు. 33.16 కిలోమీటర్ల డ్రైనేజీలలో 21.06 కిలోమీటర్లను శుభ్రపరిచి 238 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. 26 సోక్‌పిట్లకు మంజూరు చేసి వాటిలో 3 పనులు ప్రారంభించారు.

జడ్చర్ల మండలంలోని 45 గ్రామ పంచాయతీలలో 112.6 కిలోమీటర్ల రోడ్లలో 56.25 కిలోమీటర్లను శుభ్రపరిచారు. 58.5 కిలోమీటర్ల డ్రైనేజీలలో 24.4 కిలోమీటర్లను శుభ్రపరిచి 518 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. మండలంలో 45 సోక్‌పిట్లకు మంజూరు ఇచ్చినా పనులు ఇంకా ప్రారంభం కాలేదు.

కోయిలకొండ మండలంలోని 44 గ్రామ పంచాయతీలలో 101 కిలోమీటర్ల రోడ్లలో 41 కిలోమీటర్లను శుభ్రపరిచారు. 38 కిలోమీటర్ల డ్రైనేజీలలో 22 కిలోమీటర్లను శుభ్రపరిచి 198 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. 34 సోక్‌పిట్లకు మంజూరు చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదు.

కౌకుంట్ల మండలంలోని 12 గ్రామ పంచాయతీలలో 46 కిలోమీటర్ల రోడ్లలో 23.1 కిలోమీటర్లను శుభ్రపరిచారు. 30.7 కిలోమీటర్ల డ్రైనేజీలలో 15 కిలోమీటర్లను శుభ్రపరిచి 205 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. 13 సోక్‌పిట్లకు మంజూరు చేసి వాటిలో 6 పనులు ప్రారంభించారు.

మహబూబ్‌నగర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో 66.05 కిలోమీటర్ల రోడ్లలో 39 కిలోమీటర్లను శుభ్రపరిచారు. 34.05 కిలోమీటర్ల డ్రైనేజీలలో 19.06 కిలోమీటర్లను శుభ్రపరిచి 477 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. 27 సోక్‌పిట్లకు మంజూరు చేసి వాటిలో 2 పనులు ప్రారంభించారు.

మిడ్జిల్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో 36.14 కిలోమీటర్ల రోడ్లలో 23.9 కిలోమీటర్లను శుభ్రపరిచారు. 14.1 కిలోమీటర్ల డ్రైనేజీలలో 9.7 కిలోమీటర్లను శుభ్రపరిచి 91.5 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. 13 సోక్‌పిట్లకు మంజూరు చేసి వాటిలో 3 పనులు ప్రారంభించారు.

మొహమ్మదాబాద్ మండలంలో ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టి 41 ప్రదేశాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. మొత్తం 159 కిలోల ఘన వ్యర్థాలను తొలగించారు. ప్రకృతి పార్కుల్లో నిర్వహణ పనులను గుర్తించారు.

మూసాపేట్ మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో 53 కిలోమీటర్ల రోడ్లలో 27 కిలోమీటర్లను శుభ్రపరిచారు. 46 కిలోమీటర్ల డ్రైనేజీలలో 28 కిలోమీటర్లను శుభ్రపరిచి 180 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. 12 సోక్‌పిట్లకు మంజూరు చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదు.
నవాబ్‌పేట్ మండలంలో ఘన వ్యర్థాల నిర్వహణ, ఈ-వేస్ట్ సేకరణపై చర్యలు చేపట్టారు. అనేక ప్రదేశాల్లో శుభ్రపరిచే కార్యక్రమాలు నిర్వహించి ప్రకృతి పార్కుల్లో నిర్వహణ పనులను గుర్తించారు.

రాజాపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో 58.65 కిలోమీటర్ల రోడ్లలో 40.45 కిలోమీటర్లను శుభ్రపరిచారు. 18.92 కిలోమీటర్ల డ్రైనేజీలలో 10.77 కిలోమీటర్లను శుభ్రపరిచి 448 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లారు. 12 సోక్‌పిట్లకు మంజూరు చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రత్యేక దృష్టి సారించాలి

అచ్చంపేట మార్చి 10( ప్రజా జ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో
ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" పై ప్రత్యేక దృష్టి సారించి, అచ్చంపేట మున్సిపాలిటీలో సమర్థవంతంగా అమలు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని 3వ వార్డు హిందూ స్మశాన వాటికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన శ్మశానంలో ముళ్లచెట్ల తొలగింపు, పరిశుభ్రత కార్యక్రమాలను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పరిశీలించారు. స్మశాన వాటికలో ముళ్ల కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, దహన సంస్కారాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా దారి వసతులను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభమైన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జూన్ 12వ తేదీ వరకు ఐదు దశల్లో 99 రోజులపాటు వివిధ శాఖలకు సంబంధించిన పది ముఖ్య అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు..అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి-పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట మున్సిపల్ చైర్మెన్ గార్లపాటి శ్రీనివాసులు, ఆర్డీఓ యాదగిరి, మున్సిపల్ కమిషనర్ మురళి, ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు




## పాలమూరు ప్రాంత సాగునీటి ప్రాజెక్టులకు వేగం ప్రత్యేక చర్యలు

నెలల్లో పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకువస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా రైతులకు నీళ్లు అందిస్తామని వివరించారు రాష్ట్ర ప్రజలకు సాగునీరు త్వరలోనే అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా, కొయిలసాగర్ సాగునీటి ప్రాజెక్టుల పనులను 2027 మార్చి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. తెలంగాణకు కృష్ణా నదిలో ఉన్న హక్కు మేరకు నీటిని పూర్తిగా వినియోగించుకుంటామని ఒక్క బొట్టు కూడా వృథా కాకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేశారు.ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రిలు తెలిపారు.
వచ్చే ఏడాది కాలంలో కల్వకుర్తి ప్రాజెక్టుకు రూ.909 కోట్లు, నెట్టంపాడు ప్రాజెక్టుకు రూ.252 కోట్లు, భీమా ప్రాజెక్టుకు రూ.200 కోట్లు, కొయిలసాగర్ ప్రాజెక్టుకు రూ.185 కోట్లు కేటాయించామని చెప్పారు. ఈ పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేసేందుకు భూసేకరణ మరియు పునరావాస చర్యలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల కోసం భూసేకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఈ పనుల కోసం జూన్ 2 నాటికి రూ.5,000 కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.2014 తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు.పాలమూరు--రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో నీటి ఎత్తిపోతల పాయింట్‌ను జూరాల నుంచి శ్రీశైలం కు మార్చడం వల్ల ఖర్చులు పెరిగి రాష్ట్రానికి నష్టం జరిగిందని అన్నారు.ఇదే విధంగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో తుమ్మిడిహట్టి స్థానంలో మేడిగడ్డను ఎంచుకోవడం కూడా తెలంగాణ రైతులకు అన్యాయం చేసిన నిర్ణయమని ఆయన వ్యాఖ్యానించారు.ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అవసరమైన నిధులను కేటాయించి ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తుందని మంత్రి తెలిపారు అన్ని పనులు పారదర్శకంగా,చట్టబద్ధంగా చేపడతామని స్పష్టం చేశారు.కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని రైతులకు నీటి అందుబాటు పంటల ఉత్పత్తి పెరుగుదల మరియు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కేంద్రిత విధానాలతో ముందుకు సాగుతోందని తెలిపారు.పాలమూరు--రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు గత ప్రభుత్వం రూ.35,200 కోట్లకు పరిపాలనా అనుమతి ఇచ్చి సుమారు రూ.27,000 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదని ఆయన అన్నారు. 2023 సెప్టెంబర్‌లో ఒక పంపును కేవలం గంటపాటు మాత్రమే నడిపారని, ఒక్క ఎకరానికి కూడా నీరు అందలేదని విమర్శించారు.
ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగి రూ.55,000 కోట్లకు పైగాచేరిందని,డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ కలుపుకుంటే మొత్తం వ్యయం రూ.80,000 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. అయినప్పటికీ ఈ ప్రాజెక్టును పూర్తి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.
2023 డిసెంబర్ 7 నుంచి ఇప్పటివరకు పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు కోసం రూ.7,161 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ప్రాజెక్టు పనులకు రూ.6,718 కోట్లు, భూసేకరణకు రూ.284.71 కోట్లు, పునరావాసానికి రూ.63.65 కోట్లు మరియు ఇతర పనులకు రూ.94 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.జూరాల ప్రాజెక్టు డీసిల్టింగ్
ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో డీసిల్టింగ్ పనులను వెంటనే చేపట్టాలని సాగునీటి శాఖ అధికారులకు మంత్రులు ఆదేశించారు. 1995లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు మొదట 11.94 టీఎంసీల స్థూల నిల్వ సామర్థ్యంతో రూపుదిద్దుకున్నప్పటికీ, కాలక్రమేణా మట్టికూడిక కారణంగా ప్రస్తుతం సుమారు 9 టీఎంసీలకు తగ్గిందనితెలిపారు.డీసిల్టింగ్ ద్వారా తీసే ఇసుకను గోదావరి పరివాహక ప్రాంతంలోని ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనుల్లో వినియోగించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు.తెలంగాణకు కృష్ణా నదిలో ఉన్న హక్కు మేరకు నీటిని పూర్తిగా వినియోగించుకుంటామని మంత్రి మళ్లీ స్పష్టం చేశారు ఇటీవల ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో 148.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి నమోదు కావడం దేశంలోనే అత్యధికమని తెలిపారు. అలాగే సుమారు 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20,000 కోట్లు నేరుగా జమ చేశామని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నది చెప్పారు.

# మహిళా విద్య కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే స్మరణ

**గద్వాల (ప్రజా జ్యోతి) మార్చి 10:**

చదువుల తల్లి సావిత్రి భాయ్ పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించినపివైఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య,ఐఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి. జమ్మిచేడు కార్తీక్గద్వాల జిల్లా కేంద్రం లోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా వారు మాట్లాడుతూ,భారతదేశపు తొలి మహిళాఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి ప్రతి ఏటా మార్చి10న జరుపుకుంటున్నాం.1897లో ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ ఆమె ఈ తేదీన కన్నుమూశారు.స్త్రీ విద్య,సమానత్వం కోసం పోరాడిన సావిత్రిబాయి పూలేను భారతీయ నారీవాద తల్లి గా క్రాంతిజ్యోతిగ అభివర్ణిస్తారు అని తెలిపారు.భర్త మహాత్మ జ్యోతిబాపూలే తో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు. కుల వివక్ష,లింగ వివక్ష, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా,వితంతు పునర్వివాహాల కోసం కృషి చేశారు అని అన్నారు.1897లో ప్లేగు వ్యాధితో బాధపడుతున్న వారికి సేవ చేస్తుండగా, ఆమెకు కూడా ప్లేగు సోకి 66 ఏళ్ల వయసులో



మరణించారు.ఆమె నిస్వార్థ సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గంజిపేట అంజి,రవి, దొరబాబు,తిమ్మన్న జయన్న,సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలలను ప్రారంభించింది సావిత్రిబాయి.

### 11వ వార్డు కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్

**కొల్లాపూర్ మార్చి 10 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప నివాసంలో ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో మాట్లాడిన గుండ్రాతి కౌన్సిలర్ స్వప్న సొసైటీలో మహిళలపై జరుగుతున్న హత్యలు నేరాలు బాల్య వయసు బాలికలపై జరుగుతున్న హత్యలను హరికట్టాలని సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకల సందర్భంగా కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న మాట్లాడారు,సమాజంలో పుట్టి పెరిగిన సావిత్రిబాయి చిన్న వయసులోనే జ్యోతిరావు పూలేను వివాహం చేసుకుంది మరియు ప్రారంభంలో నిరక్షరాస్యురాలు. ఆమె భర్త ఇంట్లో చదువు ద్వారా మరియు తరువాత సఖారామ్ యశ్వంత్ పరంజ్పే మరియు కేశవ్ శివరామ్ భావల్కర్ మార్గదర్శకత్వంలో ఆమె విద్యను ప్రారంభించారు. ఆమె పూణే మరియు అహల్యానగర్లలో ఉపాధ్యాయ శిక్షణ పొంది భారతదేశంలో మొట్టమొదటి వృత్తిపరంగా శిక్షణ పొందిన మహిళా ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయురాలిగా మారింది 1848లో జ్యోతిరావు మరియు సగుణబాయి క్షీర్సాగర్లతో కలిసి సమాజం నుండి తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ ఆమె పూణేలోని భిడేవాడలో గణితం సైన్స్ మరియు సామాజిక అధ్యయనాల ప్రగతిశీల సిలబస్పై దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించింది.సావిత్రిబాయి కెరీర్లో బాలికలు మరియు అణగారిన వర్గాలకు విద్యను అందించడంలో ఆమె అవిశ్రాంత కృషి గుర్తించబడింది 1851 నాటికి, ఆమె మరియు జ్యోతిరావు పూణేలో దాదాపు 150 మంది



విద్యార్థులతో మూడు బాలికల పాఠశాలలను నిర్వహించారు మహిళల హక్కులను ప్రోత్సహించడానికి 1851లో మహిళా సేవా మండల్ మరియు 1853లో వితంతువుల కోసం శిశు హత్యల నివారణ కేంద్రం బాల్హత్య ప్రతిబంధక్ గృహ వంటి చొరవలతో పాటు వారు మొత్తం 18 పాఠశాలలను ప్రారంభించారు.సావిత్రిబాయి సాహిత్య రచనలలో కావ్య పూలే 1854 మరియు బవన్ కాశీ శుభోద్ రత్నాకర్ 1892 ఉన్నాయి ఆమె 1897లో బుబోనిక్ ప్లేగుతో మరణించింది నేడు భారతదేశంలో ఆధునిక విద్య యొక్క తల్లిగా ఆమె వారసత్వం కొనసాగుతోంది స్మారక చిహ్నాలు సంస్థాగత పేర్లు మరియు సాంస్కృతిక ప్రాతినిధ్యాల ద్వారాస్మరించబడుతుంది. సొసైటీలో మహిళను అన్నింటిలోనూ పురుషులతో సమానగా సొసైటీలో భావించినప్పుడే మహిళలకు స్వేచ్ఛ అని వివరించారు.

# ఉదండాపూర్ నిర్వాసితులకు రూ.18 లక్షల సమాన పరిహారం

### - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
### -రెండు నెలల్లో రూ.374 కోట్ల పరిహారం
### -- ప్రాజెక్టు పనులు అడ్డుకుంటే చర్యలు

జడ్చర్ల, మార్చి 10, ప్రజా జ్యోతి

ఉదండాపూర్ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులైన కుటుంబాలకు ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద గతంలో అమల్లో ఉన్న పరిహారాన్ని పెంచుతూ సింగిల్ ఫ్యామిలీ, జాయింట్ ఫ్యామిలీ అనే తేడా లేకుండా ప్రతి కుటుంబానికి రూ.18 లక్షల చొప్పున సమాన పరిహారం అందించే నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. మంగళవారం జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగిల్ ఫ్యామిలీకి రూ.6.5 లక్షలు, జాయింట్ ఫ్యామిలీకి రూ.16 లక్షలు పరిహారం నిర్ణయించారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం ఆ తేడాలను తొలగించి ప్రతి కుటుంబానికి రూ.18 లక్షల పరిహారం ప్రకటించడంతో నిర్వాసితులకు రూ.2 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు అదనపు లాభం కలుగుతుందని వివరించారు.

పెంచిన పరిహారం కోసం అదనంగా రూ.146 కోట్లను మంజూరు చేయడంతో మొత్తం రూ.374 కోట్ల పరిహారాన్ని రెండు నెలల్లోపుగా నిర్వాసితులకు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇదివరకు పరిహారం పొందిన వల్లూరు, వల్లూరు తాండా గ్రామాల వారికి కూడా పెంచిన అదనపు మొత్తాన్ని అందజేస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో అవార్డు పాసైన తర్వాత కూడా ప్రత్యేకంగా ఉదండాపూర్ నిర్వాసితులకు పరిహారం పెంపు సాధ్యమైందని పేర్కొన్నారు.

ఇక నిర్వాసితులకు ఇవ్వాల్సిన పునరావాస ప్లాట్లను కూడా ప్రభుత్వమే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సమస్య పరిష్కారమైన నేపథ్యంలో ప్రాజెక్టు పనులకు అందరూ సహకరించాలని కోరుతూ, రాజకీయ కారణాలతో పనులను అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.



# మానవ సేవయే-మాధవసేవ

# అన్న నినాదమే మా లక్ష్యం!

### బీసమొల్ల నాగరాజు రాంపూర్ గ్రామ సర్పంచ్
### స్వంత ఖర్చులతో వీల్ చైర్ అందించిన
### సోషల్ వర్కర్ పెద్దపల్లి నాగరాజు
### అభినందించిన మిత్ర బృందం




**నర్వ మార్చు 10 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండలం రాంపూర్ గ్రామంలో బుధవారం ఓ నిరుపేద కుటుంబానికి చెందిన కుటుంబ యజమాని కాళ్లు చాచు పడిపోయి నడవలేని పరిస్థితుల్లో ఉన్న అతనికి వీల్చరు ఉచితంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్న యువత, సామాజిక మార్పుకోసం వెనుకబడిన బడుగు బలహీన వర్గాల ప్రజలకు సహాయం చేస్తూ నిస్సాయుల జీవితాలను మెరుగుపరచడానికి కృషి చేసి మానవ హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సమాజ శ్రేయస్సు కోసం గ్రామంలోని ప్రజలకు భవిష్యత్తులో ఎవరికీ ఏ ఆపద వచ్చినా ఆదుకునేందుకు ప్రయత్నిస్తామని వారు తెలిపారు.అనంతరం సామాజిక కార్యకర్త మా గ్రామ నివాసి పెద్దపల్లి నాగరాజు తన సొంత ఖర్చులతో తెచ్చిన వీల్ చైర్ ను రాంపూర్ గ్రామ సర్పంచ్ బీసమొల్ల నాగరాజు చేతులమీదుగా గద్దె బాలచంద్రమ్మ, కూతురు ఉప్పరి పద్మమ్మ గారికి అందజేయడం జరిగింది.నడవలేని స్థితిలో ఉన్న బాలచంద్రమ్మ గారికి వీల్ చైర్ ను అందించిన సామాజిక కార్యకర్త పెద్దపల్లి నాగరాజ్ గారికి గ్రామ సర్పంచ్ వారి మిత్ర బృందంతో కలిసి కృతజ్ఞతలు తెలియజేసి అభినందించారు

# జడ్చర్ల ప్రభుత్వాస్పత్రి స్థాయి వంద పడకలకు పెంపు

**-గతంలో 100 నుంచి 50 పడకలకు స్థాయి తగ్గింపు**
**-తాజాగా మళ్లీ 100 పడకల స్థాయి పెంచుతూ ఉత్తర్వులు**
**-బాలానగర్ ఆస్పత్రిలో పడకల సంఖ్య 23 నుంచి 30 కి పెంపు**
**-ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి**



OFFICE OF THE COMMISSIONER, TELANGANA VAIDYA VIDHANA PARISHAD, HYDERABAD

U.O. Note No.668/PLG-II/2014 Dated:09 .03.2026

Sub: TVVP – IHFMS - Revised RBS (Reckonable Bed Strength) for certain hospitals for the financial year 2025-26 –Communicated – Reg.

Ref: 1. U.O. Note No.668/PLG-II/2024, Dt:14.07.2025.
2. Rc.N Spl/Plg/SDHH/MBNR/2026, Dt:30.11.2025 of the Superintendent, DHQs, Mahabubnagar District.
3. Rc.No.225/PLG/SDHH/WNPY/2026, Dt:27.01.2026 of the Superintendent, DHQs, Wanaparthy District.
4. Rc. No. MIS/Spl/DHH-JGL/2026, Dt:05.02.2026 of the Superintendent, DHQs, Jagitial District.
5. Note No.435/MIS/TVVP/2025, Dt:05.01.2026 of MIS section of this office.

&&&&&

In continuation to this office U.O. Note reference 1st cited, as per the request of the Superintendent, DHQs, concerned districts vide reference 2nd to 4th cited, and also as per the revised actual BOR furnished by the MIS section of this office vide reference 5th cited, the revised RBS (Reckonable Bed Strength) of following hospitals for the financial year 2025-26 is communicated for taking further action.

| S. No. | Name of the Hospital | District | Functional Beds | Earlier BOR furnished by MIS | Earlier permitted RBS | Revised BOR | Eligible RBS |
|---|---|---|---|---|---|---|---|
| 1. | AH Badepally | Mahabubnagar | 100 | 41 | 50 | 98 | 100 |
| 2. | CHC Balanagar | Mahabubnagar | 30 | 0 | 23 | 91 | 30 |
| 3. | CHC Veepanagandla | Wanaparthy | 30 | 73 | 23 | 72 | 23 ( remains same) |
| 4. | CHC Athmakur | Wanaparthy | 30 | 66 | 23 | 81 | 30 |
| 5. | CHC Dharmapuri | Jagitial | 30 | 10 | 15 | 149 | 45 |
| 6. | DH Mulugu | Mulugu | 100 | 95 | 100 | 147 | 147 |

Sd/- Dr.J.Ajaya Kumar
Commissioner

To
The Finance Officer, TVVP, Hyderabad.
The Superintendent, DHQs, Mahabubnagar, Wanaparthy, Jagitial and Mulugu Districts.

**జడ్చర్ల, మార్చి 10, ప్రజా జ్యోతి**

జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో పడకల సంఖ్యను 50 నుంచి 100 కు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. గతంలో జడ్చర్ల ఆస్పత్రిలోని పడకల సంఖ్యను 50 కు తగ్గిస్తూ గత ఏడాదిలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. అయితే పడకల సంఖ్యను తగ్గించిన కారణంగా ఆమేరకు ఆస్పత్రికి కేటాయించే సిబ్బంది, సౌకర్యాలు కూడా తగ్గిపోతాయని ప్రజల్లో ఆందోళన వ్యక్తమైన నేపథ్యంలో ఈ విషయాన్ని తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. దీంతో ప్రభుత్వం జడ్చర్ల (బాదేపల్లి) ఆస్పత్రిలో పడకల సంఖ్యను 50 నుంచి 100 కు పెంచుతూ వైద్యవిధాన పరిషత్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని వివరించారు. దీంతో జడ్చర్ల ఆస్పత్రికి వంద పడకల ఆస్పత్రికి వచ్చే అన్ని సౌకర్యాలు లభిస్తాయని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే బాలానగర్ సీహెచ్ సీ లో పడకల సంఖ్యను గతంలో 30 నుంచి 23 కు తగ్గించగా దీన్ని కూడా మళ్లీ 30 పడకలకు పెంచుతూ ప్రభుత్వం వైద్యవిధాన పరిషత్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

# గ్లోబల్ బ్రాండ్ గా ఇప్పపూల సారాను తయారు చేయాలి

-తెలంగాణా సాంప్రదాయక సారాగా గుర్తించాలి
-5 వేల ఏళ్ల నుంచే దేశంలో ఇప్పసారా ఉంది
-ఇప్పసారాతో రాష్ట్రానికీ మరియు గిరిజనులకు ఆదాయం
-ఇప్పసారా సేవనంతో ఆరోగ్యం
-రసాయనాలతో తయారు చేసే సారాకు నేను వ్యతిరేకం
-ఇప్పసారా విషయంగా అసెంబ్లీలో మాట్లాడుతా
-ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, మార్చి10, ప్రజా జ్యోతి**

రసాయనాలు ఉపయోగించి తయారు చేసే కల్తీ సారా గురించి తాను మాట్లాడటం లేదని, అడవుల్లో సహజంగా దొరికే ఇప్పపూలతో తయారు చేసే సారాను ప్రమోట్ చేయాలని మాత్రమే కోరుతున్నానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. ఇప్పపూలతో తయారు చేసే సారాతో తెలంగాణ బ్రాండ్ ను క్రియేట్ చేయాలని, తద్వారా అటు ప్రభుత్వానికీ ఇటు ఆదివాసీ, గిరిజనులకు కూడా భారీ ఎత్తున ఆదాయం వచ్చేలా చూడాలని తాను ప్రభుత్వాన్ని కోరనున్నామని తెలిపారు. ఇప్పపూల సారా అనేది తన వ్యక్తిగత ఆలోచన అని, కేవలం తాను గిరిజనుల కోసమే దీని గురించి అసెంబ్లీలో మాట్లాడాలని నిర్ణయించుకున్నానని వివరించారు.

జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం క్రిక్కిరిసిన విలేఖరుల సమావేశంలో అనిరుధ్ రెడ్డి తాను సారాపై చేసిన వాఖ్యలకు వివరణ ఇచ్చారు. ఇప్పపూలతో సారా తయారు చేయడం అనేది 5వేల ఏళ్ల క్రితం నుంచే మన దేశంలో ఉందని, అయితే బ్రిటీష్ వాళ్లు మన దేశానికి వచ్చిన తర్వాత వారు తయారు చేసే మద్యాన్ని అమ్ముకోవడానికి ఇప్పసారా తయారీని బంద్ చేయించారని చెప్పారు. గతంలో ఇప్పసారా తాగిన వాళ్లు 115 ఏళ్ల వరకూ బతికే వారని, అయితే ఇప్పుడు తాగుతున్న మద్యం కారణంగా 60 ఏళ్లకే మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయం గురించి తాను ఎంతో పరిశోధన చేసిన తర్వాతనే ఈ విషయాలపై మాట్లాడుతున్నానని తెలిపారు. విదేశాల్లో మన ఇప్పపూల తరహాలోనే తయారు చేసి టకీలా అనే సారా ద్వారా దాన్ని తయారు చేసే దేశం లక్ష కోట్ల ఆదాయాన్ని సంపాదిస్తోందని, అలాగే చైనా, జపాన్ లు కూడా తమ సాంప్రదాయపు మద్యాన్ని తయారు చేసి ప్రపంచ వ్యాప్తంగా అమ్ముతున్నాయని అన్నారు. అదే విధంగా సాంప్రదాయకమైన ఇప్పసారా ను కూడా తెలంగాణ రాష్ట్రంలో ప్రమోట్ చేయడం ద్వారా మన రాష్ట్రానికి కూడా లక్ష కోట్ల ఆదాయాన్ని సంపాదించి పెట్టాలని, దాని ద్వారా ఆదివాసీ, గిరిజనులు కూడా ప్రతి యేటా లక్షల రుపాయల ఆదాయాన్ని సంపాదించుకోవాలన్నదే తన లక్ష్యమని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని నల్లమల తో సహా అటవీ ప్రాంతాల్లో ఇప్పపూలు విస్తారంగా లభిస్తాయని వాటిని సేకరించడం ద్వారా ఆదివాసీ బిడ్డలకు ఉపాధి లభిస్తుందన్నారు. ఇప్పసారాకు ప్రపంచ వ్యాప్తంగా ఒక గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్ ను తీసుకురావాలన్నదే తన ఆలోచన అని అనిరుధ్ రెడ్డి చెప్పారు. అయితే రసాయనాలు ఉపయోగించి తయారు చేసే కల్తీ సారా గురించి తాను మాట్లాడటం లేదని ఆయన స్పష్టం చేసారు. చీఫ్ లిక్కర్ గురించి కూడా మాట్లాడబోనన్నారు. బెల్టుషాపులను అరికట్టడంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయని, తాను కూడా గతంలో తన నియోజకవర్గంలో వాటిని పూర్తిగా అరికడతానని హామీ ఇచ్చానని, అయితే నిబంధనల ప్రకారంగా 7 బాటిళ్ల కంటే తక్కువ మద్యం ఉన్నప్పుడు వాటిని పట్టుకొని కేసు చేయడం సాధ్యం కాదని చెప్పారు. ఈ లొసుగు ఆధారంగా బెల్టుషాపుల్లో 6 బాటిళ్ల కంటే తక్కువ మద్యాన్ని పెట్టుకొని అమ్ముకుంటున్నారని వాపోయారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారమే ఇప్పసారా అని అభిప్రాయపడ్డారు. ఇప్పసారాను ప్రమోట్ చేయాలన్నది గిరిజనులు, ఆదివాసీలకు ఉపాధి కల్పించాలనే తన సొంత ఆలోచన మాత్రమేనని విలేఖరులు అడిగిన ఒక ప్రశ్నకు బదులుగా ఎమ్మెల్యే స్పష్టీకరించారు. ఇప్పసారాతో లాభాలు ఉన్నాయని, అలాగే కొన్ని నష్టాలు కూడా ఉన్నాయని వీటన్నింటిని గురించి తాను అసెంబ్లీలో మాట్లాడుతానని ఈ విషయంలో తప్పొప్పులు ఏమైనా ఉంటే అసెంబ్లీలోనే సరిదిద్దుకుంటానని అనిరుధ్ అన్నారు. తాను ఇప్పసారా గురించి మాత్రమే మాట్లాడితే కొన్ని మీడియా సంస్థలు వాటికి మసాలాలు జోడించి తాను సారా ప్రభుత్వమే అమ్మాలని, సారా దుకాణాలు మళ్లీ తెరవాలని చెప్పినట్లుగా ప్రచారం చేసాయని వాటిలో వాస్తవం లేదని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక రంగ అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు బుర్ల వెంకటయ్య, టౌన్ అధ్యక్షుడు మీనాజోద్దీన్, కౌన్సిలర్ చైతన్య చౌహన్, అల్వాల్ రెడ్డి, నరసింహులు, గుండు వెంకటేశం, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే మహిళలకు ఆదర్శం

**నర్వ మార్చి 10 జా జ్యోతి**

నేటి మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక సావిత్రి భాయి పూలే అని,ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని బీసీ కుల సంఘ నాయకులు సుధీర్, అయిలప్ప యాదవ్, శరణప్ప, అంబేద్కర్ యువజన సంఘం రాయికోడ్ గ్రామ అద్యక్షులు మల్లన్ కోటి శంకర్ అన్నారు. బుధవారం నర్వ మండల కేంద్రంలోని బీసీ కమ్యూనిటీ భవనంలో, రాయికోడులో జరిగిన సావిత్రిబాయి పూలే 149వ జరిగినవర్ధంతి సందర్భంగా రాయికోడ్ గ్రామం సావిత్రి బాయి పూలే జ్యోతి రావు పూలే విగ్రహాల వద్ద ఆమె విగ్రహానికి గ్రామస్తులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే త్యాగాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని ప్రతి మహిళ అలవర్చుకోవాలన్నారు.

పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకువెళు న్నారంటే అది సావిత్రిభాయి పూలే ఆనాడు వేసిన సాహసోపేతమైన పోరాటంతోనే సాధ్యమైందన్నారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల కుల సంఘ నాయకులు, దండు అయ్యప్ప, గుడిసె వెంకటయ్య, నర్వ , గ్రామ ఉపసర్పంచ్ దండు అజయ్, నర్వ మాజీ సర్పంచ్ డాక్టర్ వెంకటేశ్వరరావు అదర్ శంకర్ పంచాయతి కార్యదర్శి రమేష్,గ్రామ ఉప సర్పంచి మ్యాతరి గోపాల్,గ్రామస్తులు కొండా నరసింహా స్వామి,మందీపుల నారాయణ రెడ్డి,రాజు వార్డుగద్వాలకు పాల్గొన్నారు మెంబర్,మేస్త్రి ఖాజా,హన్మన్న,సయ్యద్ ఖాజా మైనోద్దీన్,పుల్లరి రాజు,మేస్త్రి భీమేశ్,ఉప్పరి రవి కుమార్, యన్ నరసింహా గ్రామస్తులు తదితరులు గద్వాలకు పాల్గొన్నారు



## సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) సామాజిక సంస్కర్త, దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన గొప్ప సంఘసంస్కర్త అని పేర్కొన్నారు. మహిళలకు విద్య అందించేందుకు ఆమె చేసిన కృషి అపారమని గుర్తు చేశారు. సమాజంలో ఉన్న అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా ఆమె అనేక ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. 19వ శతాబ్దంలో మహిళలు పుస్తకం పట్టుకోవడానికే భయపడే పరిస్థితుల్లో సావిత్రిబాయి పూలే భారతదేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించడం గొప్ప చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. అలాంటి మహనీయురాలి ఆలోచనలు, సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి మహిళ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు డి. రాము, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, శేఖర్ పాల్గొన్నారు.



## ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆర్‌టీఏ కార్యాలయంలో పరిశుభ్రత కార్యక్రమం

చెత్త తొలగించి కార్యాలయ పరిసరాల శుభ్రపరిచిన సిబ్బంది



**మహబూబ్‌నగర్, మార్చి 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ ఆర్‌టీఏ కార్యాలయ ఆవరణలో మంగళవారం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి ఆవరణను శుభ్రం చేశారు.పరిశుభ్రమైన కార్యాలయ వాతావరణం ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సహాయపడుతుందని అధికారులు తెలిపారు. కార్యాలయ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌టీఓ రఘు, వాసు మరియు ఆర్‌టీఏ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరకద్ర మున్సిపాలిటీలో పరిశుభ్రత పనుల తనిఖీ



**మహబూబ్‌నగర్, మార్చి 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర మున్సిపాలిటీలో చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమాలను పురపాలక శాఖ డైరెక్టరేట్ కార్యాలయ జాయింట్ డైరెక్టర్, నోడల్ అధికారి మమత మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కోయిల్‌సాగర్ రోడ్డులోని డ్రైన్ల పూడిక తీయడం, మున్సిపాలిటీ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో చేపడుతున్న పరిశుభ్రత పనులను పరిశీలించారు. అలాగే డీఆర్‌సీసీ సెంటర్, కంపోస్టింగ్ షెడ్‌లో జరుగుతున్న కార్యకలాపాలను కూడా సమీక్షించారు. పరిశుభ్రత పనులు సమర్థవంతంగా కొనసాగాలని అధికారులకు సూచిస్తూ, మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా క్రీడాలో పాల్గొనండి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి

**నర్వ మార్చు 10 ప్రజా జ్యోతి**

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడాలలో పార్టీలకతీతంగా ఉండి క్రీడాల్లో పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లాబంగ్లా లక్ష్మి కాంతారెడ్డి, అన్నారు, బుధవారం నర్వ మండల కేంద్రంలోని తన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, బిజెపి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారతదేశ అతిపెద్ద క్రీడా వేదిక, వచ్చే నెల 9 నుండి 24 వరకు జరగబోయే ప్రధానమంత్రి సంసాద్ కిల్ మహోత్సవ్ క్రీడాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఏ క్రీడలలో 16 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయసుగల వారు ఈ క్రీడాలలో పాల్గొనుటకు అర్హులని తెలిపారు, ఆసక్తి గలవారు తమ టీం జట్లను గోడపత్రికలో ఇచ్చిన క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి మీ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు, ఈ సమావేశంలో బిజెపి మండల నాయకులు, డాక్టర్ వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి నీ రాజ్, విజయ్, శ్రీధర్ శెట్టి, సాకలి బుజ్జన్న, పాల్గొన్నారు



# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం మిలియన్ మార్చ్ స్ఫూర్తితో పోరాటం

**: బాధితుల హెచ్చరిక**
**- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బాధితుల సమావేశం -- హామీలు అమలు చేయాలని డిమాండ్**




**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో జరిగిన అన్యాయంపై మిలియన్ మార్చ్ స్ఫూర్తితో పోరాటాన్ని కొనసాగిస్తామని బాధితులు హెచ్చరించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో డబుల్ బెడ్ రూమ్ బాధితుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. ఖలీల్ పాల్గొని మాట్లాడారు. 2018లో అప్పటి జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోజ్ పేదలకు ఇచ్చిన హామీ మేరకు తమ ఇంటి స్థలాల పట్టా సర్టిఫికెట్లను ప్రభుత్వానికి అప్పగించామని ఆయన తెలిపారు. ఇంటి పట్టాలను స్వాధీనం చేసుకున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని అధికారులే ప్రకటించారని పేర్కొన్నారు. పేదలు ఆ హామీని నమ్మి తమ పట్టాలను మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో అప్పగించారని తెలిపారు. అనేకసార్లు విచారణలు నిర్వహించి అర్హుల జాబితాను కూడా రూపొందించినప్పటికీ ఆ జాబితాలో ఉన్న వారికి ఇళ్లు ఇవ్వకుండా అప్పటి అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో అర్హులు కాని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. ఈ కేటాయింపుల్లో తీవ్ర అవినీతి జరిగిందని, కొంతమంది అధికారులపై కేసులు నమోదై జైలుకు వెళ్లిన ఘటనలు కూడా జరిగినట్టు తెలిపారు.తమకు న్యాయంగా రావాల్సిన ఇళ్లు ఇవ్వకపోవడంతో పేదల ఆవేదన వల్లే మాజీ మంత్రి ఎన్నికల్లో ఓడిపోయారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి గతంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం రూపొందించిన అర్హుల జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే ఇచ్చిన హామీపై నమ్మకంతో బాధితులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. అయితే ఇటీవల ఎన్నికైన కార్పొరేటర్లు తమకు అనుకూలంగా ఉన్నవారికి ఇళ్లు కేటాయిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేను కలవడానికి నేడు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బాధితులు క్యాంప్ కార్యాలయం వద్ద వేచి ఉన్నప్పటికీ ఆయన అందుబాటులోకి రాలేదని తెలిపారు. దీంతో అక్కడే సమావేశం నిర్వహించిన బాధితులు తమకు న్యాయం చేయకపోతే మిలియన్ మార్చ్ స్ఫూర్తితో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో టీఎఫ్‌టీయూ పట్టణ కార్యదర్శి ఎం.డి. జలాల్ పాషా, బాధితులు లలిత, బషీరుద్దీన్, దివ్య, సలీమా బేగం, శ్రీహరి, రాధా, మధులత, నరసింహులు, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ పీహెచ్సీలో ప్రత్యేక వైద్య శిబిరం-193 మందికి వైద్య సేవలు,ఉచిత మందులు




**మల్దకల్ మార్చి 10(ప్రజా జ్యోతి)**
:గ్రామీణ ప్రజలకు వైద్య శిబిరం ద్వారా వైద్య సేవలు అందించి,అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి చికిత్సతో పాటు ఉచిత మందులు అందించామని డాక్టర్ స్వరూపారాణి తెలిపారు.మంగళవారం మల్దకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె.సంధ్య కిరణ్మయి ఆధ్వర్యంలో"ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక స్పెషలిస్ట్ వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని మల్దకల్ మండల సర్పంచ్ ఉప్పరి చిట్టెమ్మ, ఉప సర్పంచ్ ఆంజనేయులు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వరూపారాణి మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత ప్రజలకు నిపుణ వైద్య సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.మండలంలోని సబ్‌సెంటర్ గ్రామాల్లో వ్యాధులతో బాధపడుతున్న రోగులను గుర్తించి,వారిని 102 అంబులెన్స్ ద్వారా పీహెచ్సీకి తీసుకువచ్చి వైద్యులతో పరీక్షలు నిర్వహించామని తెలిపారు.ఈ శిబిరంలో గైనకాలజీ,పీడియాట్రిషన్,జనరల్ మెడిసిన్,ఆర్థోపెడిక్,ఐ స్పెషలిస్ట్,డెంటల్ వైద్యులు ప్రజల ఆరోగ్య సమస్యలను పరిశీలించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.బీపీ,షుగర్,క్యాన్సర్‌కు సంబంధించిన ప్రాథమిక పరీక్షలు కూడా నిర్వహించారు.అవసరమైన రోగుల రక్త నమూనాలను తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్,గద్వాల్‌కు పంపించగా,తీవ్రమైన ఆరోగ్య సమస్యలున్న రోగులను గద్వాల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు.ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో మొత్తం 193 మంది ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.వీరిలో 25 మంది చిన్నపిల్లలు,కంటి సమస్యలతో 27 మంది, ఎన్సీడీ వ్యాధులతో 54 మంది,రిఫరల్ 21 మంది,సాధారణ జబ్బులతో 56 మంది,దంత సమస్యలతో 2 మంది వైద్యులను సంప్రదించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికతో వేగంగా రాష్ట్ర అభివృద్ధి

**: ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**
**- 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రాష్ట్ర అభివృద్ధి, ప్రగతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు మరియు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రహదారుల పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. రహదారులను శుభ్రపరచడం, డ్రైనేజీల్లో పూడికను తొలగించడం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికను 99 రోజుల యాక్షన్ ప్లాన్‌గా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం ఐదు దశల్లో ఐదు ప్రత్యేక కార్యక్రమాల రూపంలో కొనసాగుతుందని వివరించారు. దీని ప్రకారం ఏప్రిల్ 2న గ్రామసభలు, గ్రామస్థాయి కార్యక్రమాలు, ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు, మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు, మే 22న జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయని వెల్లడించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశుభ్రత, ఆరోగ్యం, యువత అభివృద్ధి, క్రీడలు, విద్య, పిల్లల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, రైతు సంక్షేమం, వ్యవసాయం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.
పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కాలనీలు, వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి పౌరుడు కూడా పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం.

**సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి**

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**
మండల పరిధిలోని గోపాల్ దీన్నె గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ సమస్యలను సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యటనలో భాగంగా ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకునేందుకు ఊరూర ఉద్యమం,ఉపాధి కూలీల పొట్ట కొట్టే వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాల్సిందే,ఈ చట్టంలో పనికి హామీ లేకపో వడంతోపాటు ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాలి,దేశ ప్రజల ఉపాధికి తూట్లు పొడిచి, కోట్లాది మంది పేద ప్రజల ఉపాధి దెబ్బ తీయడమే బీజేపీ దేశభక్తి,కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసి,ఉపాధి కూలీలకు కూలీ చెల్లించడానికి ఇన్ని రకాలు ఇబ్బందుల,కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద కూలీలకు ద్రోహం చేసినట్లు కాదా అన్నారు.పార్లమెంట్ లో హడావిడిగా బిల్లులు ఎందుకు తెస్తున్నారు,తక్షణమే ప్రజా వ్యతిరేక బిల్లులు ఉపసంహరించుకోవాలి,ఇప్పటికే ఉపాధి హామీ కి కుంటిసాకులు చెప్తూ నిధుల్లో కోతలు విధిస్తున్నారు.కేంద్రం కుట్రలను అడ్డుకుంటాం పోరాటాలు చేస్తాం తక్షణమే ఉపాధి హామీ బిల్లులు వెన్నక్కి తీసుకోవాలి. కనీస మంచి నీళ్లు, మెడికల్ కిట్, టెంట్ సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గ్రామ ఉపసర్పంచ్ వెంకటస్వామి, సిపిఎం నాయకులు చంద్రయ్య, కురుమయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలు ఇరగొట్టిన దుండగులు

**అలంపూర్,ఐజా (ప్రజాజ్యోతి) మార్చి 10:**
ఐజ మున్సిపల్ కేంద్రంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంలోని చూపుడు వేలును గుర్తుతెలియని దూడంగులు ఇరగొట్టడంతో స్థానిక దళిత ప్రజా సంఘ నాయకులు,ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై దళిత సంఘ నాయకులు ప్రజా సంఘ నాయకులు తదితరులు వెంటనే స్థానిక పోలీసు స్టేషన్లో ఎస్ఐ శ్రీనివాసరావు కి ఫిర్యాదు చేశారు.దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ.. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో జరిగిన సంఘటనను సిసి ఫుటేజ్ లో చూసి వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అనేక కులాలు పదవులు అనుభవిస్తున్నారు అనేకులు కూడా స్వేచ్ఛమైనటువంటి జీవితం జీవిస్తున్నారు అయినప్పటికీని అంబేద్కర్ అవమానకరమైనటువంటి పనులు చేస్తున్నారు అని ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సంఘటనతో ఐజా మున్సిపాలిటీ కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.





# ప్రగతి ప్రణాళికలో అందరి భాగస్వామ్యం అవసరం

**- సీఎస్ రామకృష్ణారావు**

**- నూతన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు 12న శిక్షణ కార్యక్రమం -- వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సూచించారు. ఈ నెల 12న నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యాచరణపై వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 12న నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంపై సీఎస్ మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె. శ్రీదేవి, సెర్ప్ సీఈఓ దివ్య, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే పేర్కొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు ప్రామాణికమైన ఫలితాలు అందేలా ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం, సామాజిక రుగ్మతల నివారణ, విద్య, వైద్యం తదితర అంశాలపై ప్రజాప్రతినిధులకు స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12,700 గ్రామ పంచాయతీలు, 110 మున్సిపల్ సంస్థలు ఉండగా, వీటిలో సుమారు 15 వేల మంది ప్రజాప్రతినిధులు ఉన్నారని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను కూడా ఆహ్వానించాలని సీఎస్ సూచించారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఫైళ్ల క్లియరెన్స్, పారిశుధ్య కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్లను అభినందించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గురువారం రోజున శిక్షణా కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పంచాయతీల సర్పంచులు, వార్డ్ సభ్యులు, మున్సిపల్ చైర్మన్లు తదితరులకు ట్రైనర్ల ద్వారా నిర్దేశిత అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. వారికి అవసరమైన శిక్షణా మెటీరియల్ కూడా అందించేలా చర్యలు తీసుకున్నామని, అందరి భాగస్వామ్యంతో జిల్లాలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పి సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట రెడ్డి, ఆర్డీఓ నవీన్, సీపీఓ రవీందర్, నగరపాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనిషి ఆలోచనలను ఎప్పుడూ చంపలేరు

**మనిషి మాయమవుతారు కానీ**
**ఆలోచనలు మాత్రం యుగయుగాలు జీవిస్తాయి**
**ప్రజల్లో చైతన్యం తేవడమే నిజమైన ఉద్యమాలు**
**ప్రజలు మేలుకొంటే మార్పు తప్పదు**
**ఆలోచనలు సమాజ మార్పుకు శాశ్వతశక్తి**
**ప్రజాస్వామ్యాన్ని కాపాడేది ప్రజల చైతన్యం**
**చైతన్యానికి పునాది యువత విద్య చైతన్యానికి పునాది**
**బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు**
**కారంగి బ్రహ్మయ్య**

**కొల్లాపూర్ మార్చి 10 ప్రజా జ్యోతి**

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ధైర్యం త్యాగం విప్లవ ఆలోచనల ప్రతీకగా నిలిచిన మహనీయులు ఎంతోమంది ఉన్నారుఉద్యమాలు పోరాటలు కాలానికి మాత్రమే పరిమితం కాదు సమాజంలో ఎక్కడ అన్యాయం అసమానత దోపిడీ ఉంటే అక్కడ ప్రజల్లో చైతన్యం పెరిగినప్పుడు ఏ అణచివేత వ్యవస్థ అయినా ఎక్కువకాలం నిలబడలేదని చరిత్ర చెబుతుందని పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న తన నివాసంలో ప్రజా జ్యోతి పత్రిక ముఖాముఖి ఇంటర్వ్యూలో మాట్లాడిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య. సొసైటీలో వ్యక్తిని అణచవచ్చు కానీ మనిషి ఆలోచనలను కాదు,చరిత్రలో గొప్ప గొప్ప మహానుభావులు రాశి చెప్పిన చరిత్రలను ప్రజాస్వామ్యం అధికారాలు సాధించిన విజయాలను పక్కదారి మళ్లించడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. రాజ్యాలు పోయిన రాజరికం లేకున్నా ఆర్థికంగా మందగించిన క్షత్రియ సాంప్రదాయాన్ని వదిలి ప్రజలలో సమైక్యమై ఎన్నో గొరిల్లా యుద్ధాలు చేసి బ్రిటిష్యాన్ని ముప్ప తిప్పలు పెట్టిన క్షత్రియ వంశాలలో ఉన్న చరిత్ర ఉంది,అనంతరం ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకులను జైలుకు పంపుతారు ఉద్యమకారులను హింసించారు రచయితలను మౌనం చేయాలని చూస్తారు కానీ మనిషి ఆలోచనలను మాత్రం ఎవ్వరూ అణచలేకపోయారు

ఇప్పుడు ఉన్న యువత తలుచుకుంటే రాజ్యాలనే కూలగొట్టొచ్చు మళ్లీ రాజకీయంలో కేవలం పాలకులను మార్చడం యువతలో ఉన్న చైతన్యం ఆలోచనలు సమాజాన్ని మార్చడం ఇప్పుడు ఉన్న యువతరం ఆలోచించాలి. అనంతరం సొసైటీలో నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాలపైన కుల వ్యవస్థ బాలికలపై వేధింపులు దేవాలయాల ప్రవేశాలను అడ్డుకోవడం కులాల పేరుతో అవమానించడం అనేక చోట్ల జరుగుతున్న సంఘటనలు నిత్యం చూస్తూనే ఉన్నాము మొత్తానికి వీటిని అరికట్టే చట్టం లేదా, మొత్తం కులానికి జాతులకు మధ్య వర్గ అసమానతలు మూఢనమ్మకాలు ఆర్థిక దోపిడీ వంటి సమస్యలను నిర్మూలించడం కావాలంటే ప్రజలు చైతన్యం కావాలి ఈ మార్పు హింసతో కాదు, ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ద్వారా సాధ్యమవుతుంది.ప్రస్తుత సమాజానికి ఈ నినాదం ఇచ్చే మెసేజ్ ప్రతి ఒక్క యువతరంలో ఆలోచనలు చేయాలి ఎందుకంటే



స్వాతంత్ర్యం వచ్చిన ఎన్నో సంవత్సరాల తరువాత కూడా భారత సమాజం అనేక కుల వ్యవస్థను ప్రజా సంఘాలు ఉద్యమాలు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది పేదరికం, నిరుద్యోగం, విద్యలో అసమానతలు, ఆరోగ్య సేవల లోపం వంటి సమస్యలు ఇప్పటికీ ప్రజలను వేధిస్తున్నాయి.మరోవైపు రాజకీయ ప్రయోజనాల కోసం సమాజాన్ని మతం, కులం, ప్రాంతం ఆధారంగా విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయి ప్రజల అసలు సమస్యలను పక్కన పెట్టి భావోద్వేగాలను రెచ్చగొట్టే రాజకీయాలు పుట్టగొడుగు లాగా పెరుగుతున్నాయి.విద్య చైతన్యానికి పునాది లేదు, ఎందుకంటే

ప్రజల్లో చైతన్యం రావాలంటే ముందుగా విద్య అవసరం కానీ విద్య కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా సమాజాన్ని అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంచాలి.శాస్త్రీయ దృక్పథం విమర్శనాత్మక ఆలోచన ప్రజాస్వామ్య విలువలు విద్య ద్వారా అభివృద్ధి చెందాలి కానీ విద్యను పూర్తిగా మార్కెట్ ఆధీనంలోకి నెట్టే ధోరణి పెరుగుతోంది విద్య వ్యాపారంగా మారితే సామాజిక చైతన్యం తగ్గిపోతుంది.అందుకే ప్రజా విద్యను బలోపేతం చేయడం సమాజలో రాబోయే బాలల భవిష్యత్తుకు అత్యంత అవసరం సమాజంలో ఇప్పటి యువతకు అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ సమాజ గురించి ఆలోచనలు సమస్యలపై చర్చించే యువకులు ఏ దారి పడుతున్నారో ఆలోచించండి సోషల్ మీడియా ప్రభావంలో అసలు సమస్యలు పక్కకు పడిపోతున్నాయి.ప్రజాస్వామ్యాన్ని కాపాడేది యువత ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికలతో మాత్రమే పూర్తికాదు ప్రజలు ప్రశ్నించే హక్కువినియోగించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది.ప్రజలు మౌనంగా ఉంటే అధికార దుర్వినియోగం పెరుగుతుంది, ప్రజలు చైతన్యవంతులు అయితేనే పాలకులు బాధ్యతాయుతంగా పనిచేస్తారు.అందుకే ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఒక సామాజిక బాధ్యత చరిత్రలో మార్పులు మహనీయులు మహానుభావులలో గొప్ప మార్పుల ఆలోచనల నుంచే ప్రారంభమయ్యాయి స్వేచ్ఛ సమానత్వం న్యాయం వంటి విలువలు ముందుగా ఆలోచనలుగా పుట్టాయి, తరువాత అవి ఉద్యమాలుగా మారాయవి.అణచివేత ఎంత బలంగా ఉన్నా చైతన్యం పెరిగినప్పుడు అది కూలిపోవడం అనివార్యం.ప్రజల్లో చైతన్యం పెరిగినప్పుడు అన్యాయం నిలవదు సమానత్వం కోసం పోరాటం బలపడుతుంది ప్రజాస్వామ్యం సజీవంగా ఉంటుంది.ప్రజల్లో అవగాహన పెంపొందించడంసమానత్వం కోసం పోరాడడం.ప్రజలు మేల్కొంటే మార్పు తప్పదు బడే బాబులు డేరా బాబులుమాయమవుతారు, కానీ మనిషి ఆలోచనలు యుగయుగాల పాటు జీవిస్తాయి.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**- భూత్పూర్‌లో రైతులకు స్ప్రింక్లర్ సెట్లు, ప్లాస్టిక్ క్రెట్స్ పంపిణీ**




**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం భూత్పూర్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు స్ప్రింక్లర్ సెట్లు, ప్లాస్టిక్ క్రెట్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా భూత్పూర్, అడ్డాకుల, మూసాపేట్ మండలాలకు చెందిన రైతులకు స్ప్రింక్లర్ సెట్లు అందజేశారు. అలాగే భూత్పూర్ మండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన రైతులకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో హార్టికల్చర్ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ అమలు చేసిందన్నారు. వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం నిలిపివేసిన వ్యవసాయ యాంత్రికరణ పథకాన్ని పునరుద్ధరించడంతో పాటు పంట బీమా పథకాన్ని కూడా తిరిగి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

రైతుబంధు పేరుతో గత ప్రభుత్వం రైతులకు ఇచ్చే అనేక సబ్సిడీలను ఎత్తివేసిందని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు పనిముట్లు, స్ప్రింక్లర్ సెట్లు అందజేస్తూ అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వానికి రైతులు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మైక్రో ఇరిగేషన్ పథకం కింద 86 మంది రైతులకు సబ్సిడీపై స్ప్రింక్లర్ సెట్లు అందజేసినట్టు తెలిపారు. వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం కింద రైతులకు ప్లాస్టిక్ క్రెట్స్ (టమాటా బాక్సులు), వర్మి కంపోస్ట్ తయారీ బెడ్లను కూడా పంపిణీ చేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా రైతులతో వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం అమలుపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళి, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నగదు పారి తోషికాలు.. అందజేత :సీఐ చక్కెర వెంకటేశ్వర్లు

**-పెద్దమారూర్ జడ్‌పీహెచ్‌ఎస్‌లో సీఐ వెంకటేశ్వర్లు ప్రోత్సాహం**

**-17 ఏళ్లుగా కొనసాగుతున్న అభినందన కార్యక్రమం**

**చిన్నంబావి, మార్చి 10 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దమారూర్ జడ్‌పీహెచ్‌ఎస్‌లో ప్రతిభ కనబరిచిన పదో తరగతి విద్యార్థులకు మంగళవారం నగదు బహుమతులు అందజేశారు. పెద్దమారూర్ గ్రామానికి చెందిన, ప్రస్తుతం పోలీస్ శాఖలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సీఐ చక్కెర వెంకటేశ్వర్లు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా విద్యార్థులను ప్రోత్సహించారు.2024--25 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థుల్లో దీపికకు రూ.4,500 ప్రథమ బహుమతి, దీక్షితకు రూ.3,500 ద్వితీయ బహుమతి, విశ్వాసాయికి రూ.2,500 తృతీయ బహుమతిని పాఠశాల హెడ్‌మాస్టర్ జి. రవణమ్మ భరత్‌కుమార్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు.సీఐ. చక్కెర వెంకటేశ్వర్లు 2009 సంవత్సరం నుండి వరుసగా 17 ఏళ్లుగా పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి నగదు బహుమతులు అందిస్తూ వారికి ప్రోత్సాహం అందిస్తున్నారు. తాను పుట్టి పెరిగిన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరాలని లక్ష్యంగా పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్‌మాస్టర్ రవణమ్మ భరత్‌కుమార్ నాయక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సీఐ వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచి ఉన్నత స్థాయికి చేరేలా ప్రోత్సహిస్తున్న ఆయన సేవ గ్రామంలో ఆదర్శప్రాయంగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు.





# పెద్దమారూర్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



-పదో తరగతి విద్యార్థులకు ధైర్యం నింపిన ఎస్సై నాగరాజు

**చిన్నంబావి, మార్చి 10 (ప్రజాజ్యోతి)**
పదేళ్ల పాఠశాల ప్రయాణం.. వెలకట్టలేని స్నేహాలు.. కన్నతండ్రిలా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు.. ఇవన్నీ ఒక ఎత్తైతే, ఇప్పుడు ఆ గడప దాటి వెళ్తున్నామన్న బాధ మరో ఎత్తు. చిన్నంబావి మండలం, పెద్ద మారూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత భావోద్వేగాల మధ్య జరిగింది.?9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఈ వీడ్కోలు సమావేశం కేవలం వేడుకగానే కాకుండా ఆత్మీయ కలయికగా మారింది. పాఠశాల ప్రాంగణంలో గడిపిన ప్రతి క్షణం విద్యార్థుల కళ్లముందు కదలాడాయి. తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరిస్తూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నప్పుడు పలువురి విద్యార్థుల కళ్లు చెమర్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిన్నంబావి మండల ఎస్సై నాగరాజు విద్యార్థులకు ధైర్యం నింపారు. పదో తరగతి పరీక్షలు జీవితంలో కీలకమైన మలుపు అని పేర్కొన్నారు. భయపడకుండా ధైర్యంగా



పరీక్షలు రాయాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. రమణమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రోత్సహిస్తూ చదువుకు సహకరించాలని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. షబానా బేగం, శివలీల, పుష్పావతమ్మ, భరత్, యాదయ్య, రత్తయ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక పంపిణీ... ఆన్‌లైన్ ద్వారా చేపట్టాలి

- ప్రతి ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ మార్చి 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
నాగర్ కర్నూలు జిల్లాలో ప్రజల అవసరాలు మరియు ప్రభుత్వ పనుల కోసం అవసరమైన ఇసుకను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే దరఖాస్తు చేసుకుని, పొందే విధంగా చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రజల అవసరాలకు, అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను కూడా ఆన్‌లైన్ ద్వారానే పంపిణీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ అవసరాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే ట్రాక్టర్ యాజమాన్యాలు తమ వాహనాలను ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకుంటే వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. జీపీఎస్ కలిగి మైనింగ్ శాఖ వద్ద రిజిస్టర్ అయిన వాహనాల ద్వారానే ఇసుక రవాణాకు అనుమతించాలని ఆదేశించారు. జిల్లాలో



ఉన్న 18 ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు పర్యవేక్షణలో ఉండేలా చూడాలని తెలిపారు.
ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే లోడింగ్ నిర్వహించాలని సూచించారు. అక్రమంగా ఇసుక తరలించే వాహనాలు పట్టుబడితే రూ. 20 వేల వరకు జరిమానా విధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మరిన్ని ఇసుక రీచ్‌లు ప్రారంభించేందుకు తహసీల్దార్లు ఆన్‌లైన్ ద్వారా ప్రతిపాదనలు పంపాలని సూచించారు.
ఈ సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి వెంకటరమణ, కలెక్టరేట్ సి సెక్షన్ తహసీల్దార్ రవికుమార్, వంగూర్, ఉప్పునుంతల, కల్వకుర్తి తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాల అవమానంపై ఆగ్రహం

-దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి:ఎంఆర్‌పీఎస్

కే టి దొడ్డి మార్చి 10(ప్రజా జ్యోతి):అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అంబేద్కర్ సర్కిల్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడంపై ఎంఆర్‌పీఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహానికి ఎడమ చేతి చూపుడు వేళును విరగొట్టడం జరిగినట్లు తెలిపారు. అలాగే మానవపాడు మండలం పెద్దపోతులపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహంపై తలపై పెయింట్ వేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు. ఈ ఘటనలకు కారణమైన వారిని గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేటీ దొడ్డి మండల కేంద్రంతో పాటు గువ్వలదిన్నె గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న విగ్రహ స్థలంలోనే భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రతి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల సమీపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేటీ దొడ్డి సర్పంచ్‌తో పాటు ఎంఆర్‌పీఎస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రేపటి తరానికి సావిత్రిబాయి పూలే ఆదర్శం

బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్




**కొల్లాపూర్ మార్చి 10 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న గర్ల్స్ హైస్కూ ఆవరణలో విద్యార్థులు.ఉపాధ్యాయులు కలిసి భారతదేశ తొలి మహిళాఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని పెట్టి పూలమాలలు సమర్పించి 129వ.వర్ధంతి వేడుకలను ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ మాట్లాడుతూ. 1831 జనవరి 3న మహారాష్ట్ర సతారా జిల్లా నయాగావ్‌లో జన్మించిన ఆమె, భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848లో పూణేలో మొదటి బాలికల పాఠశాలను స్థాపించారు. మహిళా విద్య, సమానత్వం, కుల వివక్ష తొలగింపు కోసం జీవితాంతం పోరాడిన ఆమె 1897 మార్చి 10న మరణించారు.సావిత్రిబాయి పూలే అజ్ఞానం వివక్షలను ఎదిరించి మహిళలకు విద్యా హక్కు కల్పించారని కావ్యపూలె సత్యశోధక సమాజం ద్వారా సామాజిక సంస్కరణలకు దోహదపడ్డారని స్మరించారు. ఆమె ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు.ఉపాధ్యాయులు.తదితరులు పాల్గొన్నారు.

# మధుసూదన శర్మకు ధర్మనిధి పురస్కారం



**కొల్లాపూర్ మార్చి 10 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండలం ఎన్మనబేట్ల గ్రామానికి చెందిన మధుసూదన శర్మను తెలంగాణ సారస్వత పరిషత్ ధర్మనిధి పురస్కారానికి ఎంపిక చేసింది. మధుసూదన శర్మ 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తూ, మరోవైపు మూడు దశాబ్దాల పైబడి కవిగా, రచయితగా విస్తృతంగా రచనలు చేస్తూ ఉన్నారు.వారు ఇప్పటివరకు అడుగుజాడలు,సాహితీ ముత్యాలు,కొల్లాపూర్ సాహితీ వైభవం,కొల్లాపూర్ కృష్ణా పుష్కర శోభ ,పరంపర,అక్షర శిల్పులు మొదలైన గ్రంథాలను వెలువరించారు.వారు ఆకాశవాణి ద్వారా కూడా అనేక సాహిత్య ప్రసంగాలను చేశారు.వారి రచనలు అనేక పత్రికలలో,సంకలనాలలో ప్రచురితం అయ్యాయి.అంతేకాకుండా వీరు తెలుగు భారతి సాహిత్య సంస్థకు ప్రధాన కార్యదర్శిగా,పలు సాహిత్య కార్యక్రమాలను కూడా నిర్వహించారు.వారి కృషిని గుర్తించి పరిషత్తు వీరికి ధర్మనిధి పురస్కారానికి ఎంపిక చేసింది. ఈనెల 17వ తేదీన హైదరాబాదులోని తెలంగాణ సరస్వత పరిషత్ లోని శ్రీ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రధానం చేస్తారు.మధుసూదన శర్మకు ఈ పురస్కారం లభించడం పట్ల కొల్లాపూర్ కవులు, రచయితలు హర్షం ప్రకటించారు

# వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోదాల బీరయ్య యాదవ్.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
మండల కేంద్రానికి చెందిన వంగల వెంకటరెడ్డి తేజవతి ల ఆహ్వానం మేరకు వారి కుమారుడు శశాంక్ రెడ్డి చిత్రల వివాహ రిసెప్షన్ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోదాల బీరయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల వెంకట్ రెడ్డి కురువ ఉషన్ బత్తుల గంగులు పాము రాజశేఖర్ యస్ వెంకటయ్య వార్డు మెంబర్లు సుద్దుల తిరుపతయ్య తోలు రాముడు మెకానిక్ రాము కానమోని మద్దిలేటి దయ్యపు వెంకటేష్ తప్పెట సాములు తదితరులు పాల్గొన్నారు



# ఇప్పసారాను ప్రోత్సహించాలన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలు దురదృష్టకరం

## జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్



**జడ్చర్ల, మార్చి 10, ప్రజా జ్యోతి**

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఇప్పపూల సారాను ప్రోత్సహించాలని చేసిన వ్యాఖ్యలు సమాజానికి హానికరమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. మద్యం కారణంగా గతంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక సారా వ్యతిరేక ఉద్యమాలు జరిగాయని, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పోరాటాలు చేసి సారా దుకాణాలను మూసివేయించే పరిస్థితి గతంలో అనేక సందర్భాలలో వచ్చాయని ఆయన గుర్తు చేశారు. అలాంటి చరిత్రను విస్మరించి మళ్లీ సారా తయారీ, విక్రయాలపై చర్చలు తెరపైకి తీసుకురావడం బాధాకరమని అన్నారు. మద్యం వల్ల ఎన్నో కుటుంబాలు దెబ్బతిన్నాయని, ఎందరో మహిళలు తమ మాంగల్య సూత్రాలను కోల్పోయే దుస్థితి ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.

సమాజంలో ఇప్పటికే మద్యపానం వల్ల పేద కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయని, అలాంటి పరిస్థితుల్లో సారాను గ్లోబల్ బ్రాండ్‌గా తయారు చేయాలని మాట్లాడటం ప్రజల సమస్యలను అర్థం చేసుకోకపోవడమేనని బాలవర్ధన్ గౌడ్ విమర్శించారు. గిరిజనులకు ఉపాధి కల్పించాలనే పేరుతో మద్యాన్ని ప్రోత్సహించడం సరైన మార్గం కాదని, ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, అటవీ ఉత్పత్తుల ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేస్తేనే నిజమైన ఉపాధి అవకాశాలు వస్తాయని సూచించారు.మద్యం విక్రయాలు పెరిగితే కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుందని, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలపై దాని ప్రభావం తీవ్రమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో సారా దుకాణాల వల్ల జరిగిన సామాజిక సమస్యలను మరచిపోకుండా ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరియు కుటుంబాల సంక్షేమం కోసం పనిచేయాల్సిన నాయకులు మద్యాన్ని ప్రోత్సహించే విధంగా వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు.

సమాజాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే విధానాలపై చర్చ జరగాలి గానీ మద్యం ఉత్పత్తి, విక్రయాలపై చర్చ జరగడం సమంజసం కాదని బాలవర్ధన్ గౌడ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# అయిజలో విద్యార్థినులకు భద్రతా అవగాహన కార్యక్రమం

**అయిజ మార్చి 10(ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు భరోసా సెంటర్ సిబ్బంది అయిజ మండల పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయిజ పట్టణంలోని నవభారతి స్కూల్,వీఆర్ టాలెంట్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినుల భద్రత,మహిళా రక్షణ,వ్యక్తిగత జాగ్రత్తలు,డిజిటల్ చైతన్యం వంటి అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు.మహిళలు,బాలికలు ఎదుర్కొనే శారీరక,మానసిక,సామాజిక,ఆన్‌లైన్ ప్రమాదాలపై వివరించి,అటువంటి పరిస్థితుల్లో ఎలా స్పందించాలి,ఎవరిని సంప్రదించాలి అనే విషయాలను తెలియజేశారు.అలాగే భరోసా సెంటర్ ద్వారా బాధితులకు అందించే చట్టపరమైన సహాయం,కౌన్సెలింగ్,వైద్య సహాయం,పోలీసు రక్షణ,పునరావాస సేవల గురించి వివరించారు.ఫోక్సో చట్టంలోని ముఖ్యమైన అంశాలను సులభంగా అర్థమయ్యేలా వివరిస్తూ,బాలలపై లైంగిక వేధింపుల నివారణకు ఈ చట్టం కీలకమని తెలిపారు.“గుడ్ టచ్-బ్యాడ్ టచ్”మధ్య తేడాలను ఉదాహరణలతో వివరించి,అనుచితంగా ఎవరైనా ప్రవర్తించినప్పుడు వెంటనే తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్--100 పోలీస్ హెల్ప్‌లైన్,1098




చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించుకోవాలని తెలిపారు.సైబర్ క్రైమ్‌పై ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ,సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని,తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయడం,వ్యక్తిగత వివరాలు లేదా ఫోటోలు పంచుకోవడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్,భరోసా సెంటర్ సపోర్ట్ పర్సన్ శిరీష,ఎఎన్ఎమ్ కవిత,వీఆర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు,నవభారతి స్కూల్ ప్రిన్సిపాల్ ఛాయాదేవి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాలపై దాడులకు పాల్పడిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -మానవపాడు ఎస్సై స్వాతి కి వినతి

### -బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దెపాగ మణి కుమార్

అలంపూర్, మానవపాడు (ప్రజాజ్యోతి) మార్చి 10: ఆదివారం రాత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపుడువేలకి తలపై పశువుల పేడ పెట్టిన అవమానపరిచిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మంగళవారం మానవపాడు ఎస్సై స్వాతి కి వినతిపత్రం అందజేసిన బీఎస్పీ నాయకులు అనంతరం వారుమాట్లాడుతూ...మానవపాడు మండల పరిధిలోని పెద్ద పోతులపాడు గ్రామంలో భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై ఆదివారం రాత్రి గుర్తుతెలియని దూడంగులు పేడతో దాడి చేసి అవమానించిన నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గద్దెపాగ మణికుమార్ డిమాండ్ చేశారు.దేశంలో ప్రతి చోట డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు దురదృష్టకరమన్నారు. మహనీయుల విగ్రహాలపై దాడులు చేసిన నిందితులపైన కఠిన చర్యలు తీసుకోవాలని కొన్ని సంవత్సరాల నుండి దేశ ప్రజలు ప్రశ్నిస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వారు ధ్వజమెత్తారు.ఐజ మున్సిపాలిటీలో కూడా కొందరు దుండగులు అంబేద్కర్ చూపుడు వేలును ధ్వంసం చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన చట్టాలను నిందితులకు కఠిన శిక్షలు అమలు చేసే విధంగా చర్యలు ఉండాలని డిమాండ్ చేశారు.గద్వాల జిల్లాలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలపైన దాడి చేసిన నిందితులను తక్షణమే పట్టుకొని చట్టపరంగా శిక్ష వేయాలన్నారు.వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా మాజీ అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు,అలంపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శాంతి రాజు, ఎర్రవల్లి మండల అధ్యక్షుడు ధర్మవరం రాముడు పాల్గొన్నారు.




## ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ



**నాగర్ కర్నూల్ : 10 మార్చ్ (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ఆవరణలో లట్టుపల్లి గ్రామానికి చెందిన పంతుల బాజీరావు మూడవ వర్ధంతిని సందర్భంగా మల్లాజీ రజిని దంపతులు రోగి సహాయకులకు మంగళవారం సత్యసాయి అన్నప్రసాద పంపిణీ కేంద్రంలో అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.అన్నదానం చేయడంతో మనపూర్వీకులు సంతృప్తి చెందుతారని అన్నారు.గర్భవతులు,రోగి సహాయకులు,చిన్నారులు 250 మందికిపైగా అన్నప్రసాదాన్ని స్వీకరించారు.అన్న ప్రసాద కేంద్రం బాధ్యులు ఏలీమే ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రతిరోజు మ:12:30 నుంచి అన్న ప్రసాదం రోగి సహాయకులకు పంపిణీ చేస్తామని ఎవరైనా పుట్టినరోజు,వివాహ దినోత్సవం ఇతర కార్యక్రమాలను పురస్కరించుకొని అన్నదానం చేయదలచిన వారు నేరుగా లేదా 9441303182 నెంబర్లో సంప్రదించాలని అన్నారు.కార్యక్రమంలో భారతమ్మ,మనస్విని,సాత్విక,సత్యసాయి,సాయి ప్రకాష్, అన్నప్రసాద కార్యదర్శి ఎలిమేశ్వరయ్య, బాలయ్య,పాండు,కృష్ణయ్య,బాలకృష్ణ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషను కలిసిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు



గద్వాల మార్చి 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):జిల్లాకు కొత్తగా నియమితులైన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషను బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరచాలని,కొత్త కాలనీలకు రోడ్లు,డ్రైనేజీ,తాగునీటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.అలాగే పట్టణంలోని పార్కులను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందేలా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కోరారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష మాట్లాడుతూ,ప్రభుత్వ పథకాల అమలులో అవినీతి,పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించేలా కృషి చేస్తామని తెలిపారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కేపీఎల్ టోర్నమెంట్ టీం

మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి10:నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబానికి కేపీఎల్ టోర్నమెంట్ టీం సభ్యులు మానవత్వంతో ముందుకు వచ్చి ఆర్థిక రూ.7000 రూపాయలు సహాయం అందజేశారు.అదేవిధంగా గ్రామంలో చనిపోయిన ప్రతి కుటుంబానికి ఎక్స్ ఆర్మీ మహిపాల్ 2000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా టీం సభ్యులు మాట్లాడుతూ,కష్టకాలంలో ఒకరికొకరు తోడుగా ఉండటం మన బాధ్యత అని తెలిపారు.గ్రామ ప్రజలు కూడా వారి సేవాభావాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ సర్పంచ్ ఉపసర్పంచ్,గ్రామ పెద్దలు,యువకులు మరియు కేపీఎల్ టీం సభ్యులు పాల్గొన్నారు.



# కొల్లాపూర్ లో 640 గ్రాముల గంజాయి ,7గురు వ్యక్తుల పట్టివేత.

**కొల్లాపూర్ మార్చి 10 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పోలీసులకు అందిన ముందస్తు సమాచారం మేరకు కొల్లాపూర్ మండల పోలీసులు ప్రత్యేక నిఘాతో దారి కాసీ గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు మరో ఐదుగురు వ్యక్తులను, వారి 2 వాహనాలను, 6 సెల్ ఫోన్లను పట్టుకుని సీజ్ చేశారు.కొల్లాపూర్ మండల పోలీస్ స్టేషన్ కార్యాలయం లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో నాగర్ కర్నూల్ పోలీస్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు మాట్లాడుతూ గంజాయి పట్టివేత ఏడుగురు వ్యక్తుల ను అదుపులోకి తీసుకొని వారి మొబైల్ ఫోన్లను సీజ్ చేసిన వివరాలను మీడియాకు తెలియజేశారు.10.03.2026 నాడు కొల్లాపూర్ మండల పోలీస్ ఎస్ఐ బండారి సురేష్ కు కొల్లాపూర్ పట్టణం లోని చుక్కాయిపల్లి రోడ్డులో ఇద్దరు వ్యక్తులు ఒక మోటార్ సైకిల్ పై కొంత గంజాయి తీసుకు వస్తున్నారని ఖచ్చితమైన ముందస్తు సమాచారం ను ఆకాశ రామన్న వ్యక్తులు అందించారు.దీనితో కొల్లాపూర్ పోలీస్ ఎస్ఐ బండారి సురేష్ పై అధికారులకు సమాచారం ఇచ్చి, వారి తో సిబ్బంది ని వెంట పెట్టుకుని గుర్తు తెలియని వ్యక్తులు అందించిన సమాచారం మేరకు ఆ ప్రాంతానికి వెళ్లి కొద్ది దూరం లో ఎవరికి కనిపించ కుండ ఉండీ కాపలా కాసారు.ఆ సమయం లో అనుమానిత వ్యక్తులు బుల్లెట్ బండి నెంబర్ టీజీ 31 బి 1579 గల దానిపై నలుపు రంగులో ఉన్న పాలిథిన్ కవర్ ను బుల్లెట్ బైక్ పైన పెట్టుకొని వస్తుండగా మఫ్టీ లో ఉన్న పోలీస్ సిబ్బంది అట్టి వ్యక్తులను అడ్డగించి పట్టు కోవడానికి వెళ్ళగా, అట్టి వ్యక్తులు పోలీస్ వారిని చూసి వారి బైక్ పై ఉన్న నల్ల రంగు కవర్ ను కింది పడ వేసి పారి పోతుండగా పోలీసులు వారిని వెంటాడి అదుపు లోకి తీసుకున్నారని డిఎస్పి బుర్రి శ్రీనివాసులు తెలియజేశారు.పోలీస్ సిబ్బంది అదుపు లోకి తీసుకున్న అట్టి వ్యక్తులను విచారించగా బోగిని పవన్ తండ్రి భీసన్న, వయస్సు : 26 సం.లు, కులం: బోయ, వృత్తి: వ్యవసాయం, నివాసం వెంకటేశ్వర కాలనీ, కొల్లాపూర్ టౌన్ సెల్ నెంబర్ 9515589588, జలకం కార్తీక్ కుమార్ తండ్రి ఈదన్న, వయస్సు 21 సంవత్సరాలు, కులం: తెలుగు, వృత్తి: కోళ్ళఫారం వ్యాపారం, నివాసం పాతబస్టాండ్, కొల్లాపూర్ టౌన్. సెల్ నెంబర్ 7075806212, అని చెప్పినట్లు డీఎస్పీ తెలియజేశారు.అలాగే అట్టి వ్యక్తులను నిశితం గా విచారించగ వారు తమను పట్టుకోవడానికి కాపలా కాసిన పోలీసులను చూసి తాము పారిపోతూ పడవేసిన ఆ నల్లటి రంగు కవర్ లో నిషేధిత గంజాయి మరియు గంజాయి పాకింగ్ కోసం చిన్న చిన్న కవర్స్ ఉన్నవని చెప్పారు అని డీఎస్పీ శ్రీనివాసులు తెలియజేశారు.బోగిని పవన్, జలకం కార్తీక్ కుమారులు గత కొన్ని సంవత్సరాల నుండి కర్ణాటక లోని బీదర్ కు కొల్లాపూర్ నుండి బైకు పై వెళ్లి అక్కడ ఒక కిలో గంజాయిని 24,000/- రూపాయల చొప్పున కొనుక్కొని కొల్లాపూర్ కు మోటార్ బైక్ పైననే తేచ్చి అట్టి గంజాయిలో కొంత వారు సేవించి మిగతా గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్ లలో ప్యాక్ చేసి ఒక ప్యాకెట్ 500/- రూపాయల చొప్పున అవసరమైన వారికి అమ్మి డబ్బు



సంపాదిస్తున్నట్లు పవన్ కార్తీక్ కుమారులు తెలియజేశారని డిఎస్పి శ్రీనివాసులు విలేకరులకు తెలియజేశారు.పోలీసులు చేసిన విచారించలో భోగిని పవన్, జలకం కార్తీక్ కుమారులు తెలిపిన సమాచారం ప్రకారం, వారి లాగే వారితో పాటు కొల్లాపూర్ పట్టణ మరియు చుట్టూ పక్కల గ్రామం లోని కొంత మంది యువకులు పిన్నం శెట్టి కిరణ్ తండ్రి శ్రీనివాసులు, పిన్నం శెట్టి అరుణ్ తండ్రి శ్రీనివాసులు, కోటకొండ వినోద్ అలియాస్ బబ్లు తండ్రి కురుమయ్య, జూపల్లి కృష్ణ వంశీ తండ్రి చంద్రశేఖర్ మరియు లింగాల మండలానికి చెందిన చీర్ల జగదీశ్ తండ్రి బుచ్చయ్య గంజాయికి బానిస అయ్యి పై వ్యక్తులు లాగే వ్యాపారం చేస్తూ అక్రమం గా అధిక మొత్తంలో డబ్బులు సంపాదిస్తున్నారు అని పవన్ కార్తీక్ కుమారులు తెలియజేశారని డిఎస్పి శ్రీనివాసులు తెలియజేశారు.పవన్ కార్తీక్ కుమారులు తెలిపిన వివరాల ప్రకారం వారు అందరూ ఈ రోజు 10-3-2026 న కొల్లాపూర్ లోని పిన్నం శెట్టి కిరణ్ తండ్రి శ్రీనివాసులు ఇంట్లో ఉన్నారని పోలీసులకు తెలుపగా కొల్లాపూర్ మండల పోలీస్ సిఐ మహేష్ ,ఎస్ఐ సురేష్ లు పోలీసు సిబ్బందిని వెంట పెట్టుకుని వెళ్ళి వారందరినీ అదుపులోకి తీసుకొని విచారించగా వారంతా గంజాయి సేవిస్తూ గంజాయిని అమ్ముకుంటూ న్నట్లు వారు చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు అని డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు విలేకరులకు తెలియజేశారు.దీనితో వారందరిపై క్రైమ్ నెంబర్

49/2026  బ/ం 27(ఎ), 8(సి) తీ/ష 20(బి)(ఐఐ) (ఏ) శీట చీణూా ఖష్-1985 కొల్లాపూర్ పోలీస్ స్టేషన్లో నమోదు చేసినట్లు, నుండి 640 గ్రాముల గంజాయిని స్వాధీనపరచుకొని ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసినట్లు వారి వద్ద నుండి 6 మొబైల్ ఫోన్లను రెండు టూ వీలర్స్ వాహనం లను సీజ్ చేసినట్లు నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు మీడియా సమావేశం లో విలేకరులకు తెలియజేశారు.ఈ మీడియా సమావేశంలో డిఎస్పి శ్రీనివాసులతో పాటు కొల్లాపూర్ మండల పోలీస్ సిఐ మహేష్ ఎస్సై బండారి సురేష్ ఈ గంజాయి పట్టివేత నిందితుల పట్టివేతలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సులభంగా ప్రజల వద్దకు చేరాలి.

**ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై మార్చి 12న తేదీన ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.**

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 10 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు మరింత సులభంగా చేరాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై మార్చి 12వ తేదీన ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, మార్చి12న సర్పంచ్, కౌన్సిలర్ లకు ఏర్పాటు చేయనున్న శిక్షణ కార్యక్రమంపై సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధుల పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వం నిర్వహిస్తున్న మొదటి కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వారి భాగస్వామ్యం కీలకంగా ఉంటుందని శిక్షణ కార్యక్రమంలో కార్యచరణ ఉద్దేశం ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా తెలియజేయాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యత పది థీమ్స్ ప్రధాన అంశాలపై ప్రజా ప్రతినిధులు వారి పాత్రను స్పష్టంగా వివరిస్తూ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి, శ్రీను లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ గది నుంచి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 12న ప్రారంభమయ్యే శిక్షణ తరగతులకు గాయత్రీ ఫంక్షన్ హాల్ సిద్ధం చేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

మార్చి 12వ తేదీన స్థానిక ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ప్రజా ప్రతినిధికి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం వివిఐపి, వి.ఐ.పి. లకు ఆహ్వానం అందేలా జాగ్రత్తలు పాటించినట్లు అన్నారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు అవసరమైన ఆహారం, ఇతర ఏర్పాట్లు కూడా కల్పించామని, ఆడియో, వీడియో వ్యవస్థ సరిగ్గా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు.శిక్షణ కార్యక్రమంలో ఉదయం సెషన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ, 10 థీమ్స్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టే పనులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంపై అవగాహన కల్పిస్తామని, లంచ్ అనంతరం పిఆర్ చట్టం, మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డిఎస్పీ లింగయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**మహబూబ్‌నగర్, మార్చి 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ పట్టణంలోని భారత్ టాకీస్ సమీపంలో మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం మంగళవారం సాయంత్రం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నేతలు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాస దీక్షలను విరమింప చేశారు. ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేస్తూ సౌభ్రాతృత్వం, సామరస్యాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. అన్ని మతాల ప్రజలు కలిసి శాంతి, ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, కార్పొరేటర్లు షబ్బీర్ అహ్మద్, ఉమర్ కొత్వాల్, సాదత్, ఆవీస్, జహీర్, సాల్మన్, చిన్న, అజ్మాత్, టూ టౌన్ సీఐ యేజాజుద్దీన్ తో పాటు పలువురు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఉద్యమ జీవితం నేటితరం యువతీ, విద్యార్థులకు ఆదర్శం.



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 10( ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆనంద నిలయం గర్ల్స్ హాస్టల్లో ాణూఖ ఆధ్వర్యంలో జనరల్ బాడీ నిర్వహించి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ాణూఖ ఆధ్వర్యంలో పూలమాలతో నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఆడపిల్లకి చదువుకునే హక్కు ఉంటుందని పోరాటం చేసి అనేక అవమానాలు పడిన ఆడపిల్లల తరపున నిలబడి చదువు చెప్పిన మొట్టమొదటి మహిళా టీచర్ గా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచిపోయింది అని అదొక్కటే కాకుండా ఈ దేశంలో ప్రతి ఒక్కరికి చదువుకునే హక్కు కలిగి ఉంటుందని ఆమె చేసిన పోరాటం ఒక నిదర్శనం గా తీసుకోవాలని చెప్పడం జరిగింది. అయినా ఈ సమాజంలో సంవత్సరాలు గడిచిన ఇప్పటికి అందరికీ చదువుకునే హక్కు అందలేకపోతోంది అనేక విభేదలతోటి చదువులు దూరం పెట్టే పరిస్థితి ఈ సమాజంలో ఇంకా కొనసాగుతుంది అని దాన్ని మార్చడం కోసం మన ాణూఖ ముందడుగులో ఉంటుందని దాంట్లో మీరందరూ భాగస్వామ్యం అయి ఈ సమాజం మార్పు కోసం శాస్త్ర విద్య కోసం మనమందరం ఐక్యంగా పోయే అవసరం ఉందని గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ాణూఖ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా నాయకులు నందిని మరియు లక్ష్మి,నందిని తోపాటు హాస్టల్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న,గో వృషభ కళ్యాణం



నాగర్ కర్నూల్ : 10 మార్చ్ (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ మునిసిపల్ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో ఈనెల 13న,గో వృషభ కళ్యాణంనిర్వహిస్తున్నట్లు అనంత శ్రీ గోశాల ట్రస్టు సభ్యులు జగన్మోహన్ తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 13వ,తేది ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి దంపతులచే గోవృషభ కళ్యాణం నిర్వహించిఅనంతరం రైతులకు గోదానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి,ఎంపీ మల్లు రవి,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్,మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,మున్సిపల్ చైర్మన్ తీగల సునింద్ర కుమార్,వైస్ చైర్మన్ బాదం రమేష్,కౌన్సిలర్ అర్జునయ్య హాజరవుతారని తెలిపారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య నిర్వహించే కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

మహబూబ్‌నగర్, మార్చి 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో రహదారులపై జరిగే ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశాన్ని నిర్వహించి రహదారి భద్రతా చర్యలపై సమీక్షించారు.

జిల్లాలోని జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై గుర్తించిన ప్రమాదకర ప్రాంతాల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-167 రహదారులపై గుర్తించిన 25 బ్లాక్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దీనికి స్పందించిన అధికారులు ఎక్కువ శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను 15 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు.

బాలానగర్ మండలంలో ఎన్‌హెచ్-44పై నిర్మాణంలో ఉన్న బాలానగర్ ఫ్లైఓవర్ పనుల పురోగతిపై కూడా కలెక్టర్ సమీక్షించారు. జాతీయ రహదారుల అథారిటీ అధికారులు పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఏప్రిల్ 15 నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. రంగారెడ్డిగూడ జంక్షన్, పోలేపల్లి ఎస్‌ఈజెడ్, మాచారం ఎక్స్‌రోడ్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు పనులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించి, వాటిని కూడా 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. రాజాపూర్ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టే విషయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశంపై పోలీసు అధికారులు వివరించగా, ఎన్‌హెచ్-44పై ఎలాంటి నిర్మాణ పనులు ప్రారంభించినా ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎన్ హెచ్ ఏ ఐ అధికారులకు సూచించారు. దీంతో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టి రద్దీని తగ్గించవచ్చని తెలిపారు.

మిడ్జిల్ మండలంలోని ఎన్‌హెచ్-167పై ఉన్న మన్ననూర్ టోల్ ప్లాజా వద్ద స్పష్టంగా కనిపించే విధంగా పెద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జడ్చర్ల నుంచి గంగాపూర్ గ్రామ జంక్షన్ వరకు అవసరమైన చోట్ల రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని రోడ్లు-భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఎన్‌హెచ్-44పై ముదిరెడ్డిపల్లి వద్ద ప్రతిపాదిత అండర్‌పాస్ నిర్మాణం విషయమై ఎన్ హెచ్ ఎఐ మరియు పోలీసు శాఖలతో కలిసి సంయుక్తంగా స్థల పరిశీలన చేసి సాధ్యతను పరిశీలించాలని సూచించారు. ముదిరెడ్డిపల్లి నుంచి పోలేపల్లి ఎస్‌ఈజెడ్ ప్రాంతానికి వాహనాలు తప్పు దిశలో ప్రయాణించడం నివారించేందుకు సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్ -- కర్నూల్ జాతీయ రహదారిపై బూరెడ్డిపల్లి ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో మరిన్ని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మల్లెబోయినపల్లి, షెరిపల్లి, తాటిపర్తి, ఉడుపి కృష్ణ హోటల్ సమీపంలో రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, భూత్పూర్ జంక్షన్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పనుల్లో కొన్నింటిని పూర్తి చేశామని, మిగిలినవి 10 రోజుల్లో పూర్తి చేస్తామని చీనా×× అధికారులు తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జాతీయ, రాష్ట్ర రహదారులపై అవసరమైన చోట జీబ్రా క్రాసింగ్లు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని రోడ్లు-భవనాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

రవాణా శాఖ పనితీరుపై సమీక్ష సందర్భంగా గత నెలలో 45 వాహనాలను తనిఖీ చేసి 8 ఉల్లంఘన కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆటోరిక్షాలలో అధిక లోడింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చలాన్లు విధిస్తున్నట్లు వివరించారు.

పోలీసు శాఖ అధికారులు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ వద్ద కొంతమంది మైనర్ బాలురు బైక్‌లపై వచ్చి విద్యార్థినులను వేధిస్తున్నారనే ఫిర్యాదు అందిన నేపథ్యంలో అక్కడ షీ టీమ్స్‌ను నియమించి నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పోలీసులకు ఆదేశించారు.

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్ల వద్ద కొత్త ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ పోలీసులు కోరగా, టెండర్లు పూర్తయ్యాయని, వచ్చే వారం లోపు 10 నుంచి 15 ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జ్ డిపిఓ వెంకటరెడ్డి, అడిషనల్ ఎస్పీ రత్నం, జిల్లా రవాణా అధికారి రఘు, ఆర్అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంధ్య, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామానుజుల రెడ్డి, ఎన్ హెచ్ ఎఐ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



చిన్నంబావి మార్చి 10 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు ఈ సందర్భంగా మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలబడాలని, భవిష్యత్తులో మంచి మార్గంలో నడిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. శ్రద్ధగా చదివి ఉన్నత చదువులు అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లలపై నమ్మకంతో చదువుల కోసం కష్టపడి ఖర్చు చేస్తూ ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, ఆ ఆశలను నెరవేర్చే విధంగా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులు, స్నేహితులతో కలిసి చదివి ఈరోజు విడిపోవడం బాధగా ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకత్వం జీవితాంతం గుర్తుండిపోతుందని పేర్కొన్నారు.విద్యార్థులు నిర్వహించిన ఆటపాటలు, నృత్యాలు, ప్రసంగాలతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవిందు, ఉపాధ్యాయులు లలిత, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు...

**కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జర్పుల శివరాం...**

కల్వకుర్తి మార్చి10( ప్రజా జ్యోతి):
పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు మతసామరస్యంతో పాటు హిందూ,ముస్లింల ఐక్యతను సూచిస్తాయని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జర్పుల శివరాం పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని అబుబకర్ మస్జిద్ లో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జర్పుల శివరాం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జర్పుల శివరాం ముస్లిం సోదరులకు ఖర్జూర పండును తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు.అనంతరం మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసాన్ని సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. నెల రోజుల పాటు కఠిన నియమాలతో అల్లాను ప్రతినిత్యం ప్రార్థించే ముస్లిం సోదరుల భక్తి విశేషమని పేర్కొన్నారు.అల్లా దయతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఇఫ్తార్ విందుకు విచ్చేసిన కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జర్పుల శివరాంను మస్జిద్ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మక్బూల్, నాయకులు యాహియాఖాన్, జమీల్,మస్జిద్ కమిటీ సభ్యులు అబ్దుల్ రహీం, నాసర్ ఖాన్,అంజద్అలీ, షకీల్,తదితరులు పాల్గొన్నారు.



## ఆరు నెలలు గడుస్తున్నా తనిఖీలు నిర్వహించిన హోటళ్ల మీద చర్యలు తీసుకోవాలి అని వినతిపత్రం

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 10 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లాలో గత సంవత్సరం 24-10-2025 నారాయణపేట జిల్లా కేంద్రంలోని పలు హోటల్లు మీద అనేక రకమైన ఆరోపణలు రావడంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినా మున్సిపల్ అధికారులు , ఆ హోటళ్లలో శుభ్రత పాటిస్తున్నారు , ఏ రకమైన ఆయిల్ ఫుడ్లను పాటిస్తున్నారు ,, శుభ్రంగా ఉన్న మటన్ చికెన్లనే వాడుతున్నారా ఎప్పటికప్పుడు నిల్వ ఉంచుతున్నారా అనే విషయాల మీద ఇప్పటివరకు, హోటల్ మీద ఏం చర్యలు తీసుకున్నారు, అపరి పరిశుభ్రంగా ఉన్న హోటల్ మీద ఎంత పెనాల్టీ వేశారు అనే విషయం మీద ఆర్టిఐ వేసిన, శివ కుమార్ అనే యువకుడు హోటల్ మీద చర్యలు తీసుకున్నారా? ఆరు నెలలు గడుస్తున్న ఎందుకు చర్యలు తీసుకోలేదు ?అని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని ఇచ్చారు శివకుమార్ అనే యువకుడు, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటల్ల యజమాన్యం, మీద, జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు స్పందించి ఇలాంటి నిర్లక్ష్యం వైఖరి కనబడుతున్న హోటల్ల మీద చర్యలు తీసుకొని వెంటనే సీజ్ చేయాలని వారు కోరుతున్నారు, ఇప్పటివరకు ఎన్ని హోటళ్లకు నోటీసులు పెనాల్టీలు వేశారు , చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

## డంపింగ్ యార్డ్ వద్ద గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు నిప్పంటింపు



**ధన్వాడ మార్చి 10(ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం రాంకిష్టయపల్లి గ్రామంలో గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్‌కు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించిన ఘటన కలకలం రేపింది గ్రామంలోని డంపింగ్ యార్డ్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల ముప్పై నిమిషాల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు గ్రామపంచాయతీ పనుల కోసం వినియోగిస్తున్న ట్రాక్టర్ డంపింగ్ యార్డ్ వద్ద నిలిపివుండగా ఆ సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్‌కు నిప్పంటించినట్లు సమాచారం దీంతో ట్రాక్టర్‌కు కొంత మేర నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది ఘటన గురించి సమాచారం అందుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు
ఈ ఘటనపై పంచాయతీ కార్యదర్శి వివరణ ఇస్తూ ట్రాక్టర్‌కు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించినట్లు తెలిపారు ఈ విషయంపై అధికారులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందిఈ ఘటనపై గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు

## ఇప్పసారా వ్యాఖ్యలపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఘాటు స్పందన

**జడ్చర్ల, మార్చి 10, ప్రజా జ్యోతి:**
ఇప్పపూల సారా అంశంపై జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సీ. లక్ష్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజల అసలు సమస్యలను పక్కనబెట్టి ఇలాంటి అంశాలపై మాట్లాడడం బాధాకరమని ఆయన అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, గత వారం రోజుల క్రితం నాగసాల గ్రామానికి చెందిన దళిత కుటుంబానికి చెందిన భీమేష్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందగా, బాదేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో భీమేష్ మృతదేహాన్ని కుక్కలు పీకతిన్న ఘటన రాష్ట్రాన్ని కలిచివేసిందని గుర్తుచేశారు. ఇంత దారుణమైన ఘటన జరిగినప్పటికీ ఇప్పటివరకు ఆ దళిత కుటుంబాన్ని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పరామర్శించకపోవడం ఎంతో విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఎమ్మెల్యే జడ్చర్లకు వచ్చి తన క్యాంపు కార్యాలయంలో ఇప్పపూల సారా అంశంపై విలేఖరుల సమావేశం నిర్వహించడానికి సమయం కేటాయిస్తారని, కానీ బాధలో ఉన్న భీమేష్ కుటుంబాన్ని పరామర్శించేందుకు మాత్రం సమయం దొరకకపోవడం బాధాకరమని లక్ష్మారెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యలపై స్పందించాల్సిన ప్రజాప్రతినిధులు ఇలాంటి ఘటనలను నిర్లక్ష్యం చేయడం సరికాదని ఆయన అన్నారు. ఈ ఘటనపై ప్రశ్నించాల్సిన మీడియా ప్రతినిధులు కూడా మూగబోయారని ఆయన విమర్శించారు. భీమేష్ మృతి తర్వాత జడ్చర్లకు వచ్చిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని ఈ విషయంపై ప్రశ్నించాల్సిన మీడియా ఎందుకు మౌనం పాటించిందో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచిచేశారు. ప్రజల ప్రాణాలు, వారి గౌరవం ముఖ్యమని, అలాంటి ఘటనలపై ముందుగా స్పందించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని మాజీ మంత్రి డాక్టర్ సీ. లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.